"ఇక నేనీ కాపురం చేయలేనండి పిన్నిగారూ! మా పుట్టింటికి వెళ్ళిపోతాను" నాలుగోసారి ముక్కు చీదాను.

"పెళ్ళిచేసి ఒక బాధ్యత తీర్చుకొన్నామని తేలిగ్గా ఓ నిట్టూర్పు విడుస్తారే కన్నవారు! మళ్ళీ వెళ్ళి వాళ్ళమీద పడడమంటే ఓ పెద్ద బండరాయి దొర్లి వాళ్ళ మీద పడ్డట్టేననుకో! పెళ్ళి కాకముందు ఉండే ఆ ఆదరణ, మన్నన ఇప్పుడెందుకుంటాయి నీ పిచ్చిగాని!" పిన్నిగారు గంభీరమైన గొంతుకతో అన్నారు.

"ఇక్కడేముంది? రోజు రోజుకూ నా బ్రతుకు పనిదానికంటే హీనమైపోతూంది. మా అత్త అనని మాట లేదు. నా దుష్ట నక్షత్ర జాతకమట. నావల్లే ఆయనకున్న టెంపరరీ ఉద్యోగం ఊడిపోయి మళ్ళీ ఉద్యోగం దొరకడంలేదట."

"అదే బుద్ధి తక్కువ మీ అత్తది. కొడుక్కి ఉద్యోగం దొరక్కపోతే కోడల్ని అనడం ఎందుకూ?"

"నా ప్రారబ్ధం కాకపోతే ఇన్ని దరఖాస్తులు పెడుతున్నారు. కాళ్ళరిగేలా ఎవరెవరి చుట్టో తిరుగుతున్నాడు. ఒక్కటి..ఒక్కటన్నా ఆయనకి దొరక కూడదా?" మళ్ళీనాకు దుఃఖం వచ్చేస్తోంది.

"మన ప్రయత్నాలకి దైవం కూడా అనుకూలించాలి. నేనొకటి చెబుతాను చేస్తావా?"

"ఏమిటది పిన్నిగారూ?" ఆశగా చూశాను.

"మనం రోజూ దేవుడి పూజ చేసుకొంటూనే ఉంటాము; రాముడు, శివుడు, కాకపోతే వెంకటరమణుడు; ఎవరో ఒక దేవుడు; ఈ దేవుళ్ళంతా వరాలిచ్చేవాళ్ళేగాని, పరీక్షల తరువాత ప్రాణాలు పోతుంటేగాని కరుణ కలుగచన్నట్లుగా ఉంటారు; కన్నీళ్ళన్నీ అయిపోయాక కరుణించే దేవతలన్నమాట; ఈ లోకంలోనే పిలువగానే పలికే దేవుడు. పిలువగానే మనకోరికలుతీర్చేదేవుడొకడున్నాడే ఆయన పటం ఇస్తాను. తీసికెళ్ళి పూజ చెయ్యి; నీకష్టాల్లో ఆదుకొంటాడు; నిన్ను నీడలా రక్షిస్తాడు."

"ఎవరాయన పిన్నిగారూ?" సంభ్రమంగా అప్పుడే నా కష్టాలు గట్టెక్కిపోయినట్లుగా అడిగాను.

"సాయిబాబా."

పిన్నిగారు బాబా భక్తురాలని నాకు తెలుసు; ప్రతి గురువారం రాత్రి ఆమె ఇంట్లో భజన జరుగుతుంది. బాబామీద గురిఉన్న వాళ్ళంతా భజనకి వస్తారు. ముఖ్యంగా ఆ వీధి ఆడవాళ్ళు వస్తారు. ఆ భజన గీతాలు మా ఇంటివరకూ వినిపిస్తాయి; నేను అత్త చాటు కోడల్ని. ఎప్పుడో పాలు పోసుకొని ఇలా బయట పడడమే కష్టం; ఇక భజనకు వెళ్ళే అవకాశం నా కెక్కడిది?

* * *

తెల్లవారు ఝామున నాలుగింటికే లేచాను. ఇంకో గంట అయితే చంటాడు లేస్తాడు. లేచినదగ్గర్నుంచీ వాడి ప్రారంభమౌతుంది; పని వెనుకే పని. ఒక్క క్షణం తీరదు; ప్రశాంతంగా ఓ గంటో పూజ చేసుకోడానికి వీలుండదు; అయినా, అత్తయ్య చూస్తే 'చంటి పిల్లతో ఏం పూజలు. జపాలు వచ్చాయి? ఏదో మా రోటి వాళ్ళట కావాలిగని!' అన్నా అనేయగలదు;

నిశ్శబ్దంగా లేచి స్నానం చేశాను. పిన్నిగారిచ్చిన పటం అందరు దేవుళ్ళ దగ్గరే పెట్టినా, ప్రత్యేకంగా ఆ పటానికే పూజ చేశాను. ఏదో సందిగ్ధంతో అన్నట్టు కాకుండా పూర్తి విశ్వాసంతో చేశాను.

పూజ పూర్తి అయ్యేసరికి అవతల చంటాడి గోల వినిపించింది.

అత్తయ్య నన్ను చూస్తూనే, "ఇంత ప్రొద్దున్నే స్నానం చేసినట్టున్నా వేమిటి?" అని అడిగింది.

"చంటాడు చీరంతా పాడు చేశాడు.





# ఇంతకు ఇంతే!

పోలంపల్లి శాంతాదేవి

ఎలాగా చీర మార్చివేయాలిగదాని.స్నానం చేశాను!"

'తల తడిపావెందుకు?' అంటుందేమో! నా గుండె కొట్టుకొంది. కాని అడగలేదు. బాబా ఆమె నోరు కట్టేశాడు కాబోలు ననిపించింది. మొదట్లో నాకు అబద్ధాలాడే అలవాటులేదు! అత్తారింటికి వచ్చాకే అత్తయ్య అనే సూటీపోటీ మాటలకు, తీసే విపరీతార్థాలకు, చేసే రాద్ధాంతాలకు భయం వేసి అబద్ధాలాడడం అలవాటైపోయింది. తరువాత అబద్ధం బయటపడితే జరిగే ప్రాయశ్చిత్తం ఎలాగూ ఉంటుంది, కాని, తొలిగండం తప్పితే చాలనిపిస్తుంది!

మధ్యాహ్నం పోస్ట్ మెన్ వచ్చి వెళ్ళాడు.

మావారి చేతికిచ్చిన కవరు చూసి ఇంటర్వ్యూ కాల్ అనుకొన్నాను, మూడు నాలుగు సంవత్సరాల నుంచి ఆయన ఇంటర్వ్యూ కాల్స్ అందుకొంటూనే ఉన్నారు. సాధ్యమైనంతవరకు ఇంటర్వ్యూలకి హాజరవుతూనే ఉన్నారు. ఆర్డర్ కాగితం మటుకు ఇంతవరకూ చేతికిరాలేదు. ఆయనలో నిరుత్సాహం చోటు చేసుకొంటూంది! దానితో చిరాకుపడడం ఎక్కువైపోయింది. నిరుద్యోగి పెళ్ళాన్ని కదూ? అత్తయ్య కంటికి అసలు కనిపించడంలేదు. బాధపడే మనసును ఈయన దగ్గరై నా వూరడించుకొందామంటే ఈయన చిరాకు స్వాములైపోయారు!

"తులసీ! అమ్మా!" ఆయన కేక పెట్టాడు. కాగితం పట్టుకొన్న ఆయన చేయి వణుకుతూంది!

"నాకు వుద్యోగం వచ్చింది! రేపే జాయినవ్వాలి!"

"ఏం వుద్యోగంరా?"

చెప్పారాయన.

నిరుద్యోగికి లేకలేక వుద్యోగం దొరికితే భటుడికి రాజపదవి లభించినట్టుగా అవుతుందేమో! ఆయన ఆనందపు తెప్ప మీద తేలిపోతున్నారు!

"నిన్న శనివారం ఏడుకొండలవాడికి ముడుపు కట్టానురా! నీ మొదటి జీతంతో మనం తిరుపతి వెళ్ళాలి! అలాగే చంటాడి వెంట్రుకలుకూడా తీసుకు రావచ్చు!" సంబరంగా అంది అత్తయ్య.

"మీ ముడుపుకు రాలేదు ఉద్యోగం! నేను తెల్లవారుఝామున లేచి, శుచిగా స్నానం చేసి భక్తితో పూజచేశాను బాబాకు. ఆయన కరుణ ఇది!" ఆనందం పట్టలేక నా అబద్ధాన్ని నేనే బయట పెట్టుకొన్నాను!

ఆయన వింతగా నాకేసీ, అత్తయ్యకేసీ చూశారు. "మీ ముడుపులకు, పూజలకు వారం రోజుల ముందుగా ఈ ఆర్డర్ కాగితం మీద ఆఫీసరు సంతకమైంది! ఈ ఆర్డర్ మూడు రోజుల క్రితం పోస్ట్ చేయ బడ్డది!"

పోస్ట్‌చేస్తే మటుకు సరిగా సమయానికి అందుతుందని ఏముంది! ఇదంతా బాబా కరుణ! నా జీవితంలో శుభోదయం తొంగి చూసినటనిపించింది.

నాకు విపరీతంగా గురి ఏర్పడిపోయింది బాబామీద. దొంగతనంగా కాక బాహాటంగానే చేయసాగాను బాబాకు పూజలూ, భజనలూ! మొదట్లో గురువారం పిన్నిగారింటికి వెళ్ళేదాన్ని భజనకని! క్రమంగా మా ఇంట్లోనే భజన కార్యక్రమం నిర్వహించసాగాను. భక్తులు కొబ్బరికాయలు, పూలదండలు, నివేదన కోసం చక్కెర

పొంగలో, మిఠాయో ఏదో ఒకటి తెస్తారు. భక్తులకి ప్రసాదం పంచగా కొంత మిగిలి పోతుంది. వారానికి వంటకి సరిపడా కొబ్బరి చిప్పలు మిగులుతాయి! భజన కార్యక్రమం లాభసాటిగా ఉండడంతో అత్తయ్య ఏమీ అనడంలేదు. ఆవిడకీ ఓ విధంగా బాబామీద భక్తి కుదిరిపోయింది. నా పూజలవల్లే ఆయనకి ఉద్యోగం వచ్చిందనీ. అదీ జేబు నింపుకొనే డిపార్ట్ మెంటులో పడ్డాడనీ.

ఆయన మొగటిజీతంతో తిరుపతి వెళ్ళ లేదుగాని ఆరునెల్ల తరువాత సకుటుంబంగా బాబాని దర్శించి వచ్చాం. నన్ను త్రిపురసుందరీదేవి పూజ చేసుకొమ్మనీ, శుభమౌతుందనీ చెప్పారు బాబా.

సంవత్సరం గడిచింది.

నాకు అత్తపోరు లేకుండా శాశ్వతంగా ఆమె వెళ్ళిపోయింది ఈ లోకం నుంచి! ఇప్పుడు నేను సర్వ స్వతంత్రురాలిని! మూడు పువ్వులు ఆరు కాయలన్నట్టుగా ఉంది మా సంసారం! ఇంటినిండా సోఫాలు, బీరువాలు, కోరిన నగ చేయించుకునే స్తోమత అన్నీ ఏర్పడ్డాయి!

ఇంటి నిండా నౌకర్లు!

వంటకి ఒకడు! పిల్లల్ని ఆడించడానికి ఒకడు! ఆఫీసు జీపు. పెద్ద పెద్ద వాళ్ళతో పరిచయాలు! అష్ట భాగ్యాలన్నట్టుగా ఉంది జీవితం. ఐశ్వర్యం పెరుగుతున్నకొద్దీ పూజలు పెరుగుతున్నాయి! పూజలు పెరిగే కొద్దీ ఐశ్వర్యం వచ్చి పడుతూంది!

**ఔను నిజం !**

చైనాలోని జనవాహిని ఒక్కసారి మూక వుమ్మడిన కిందకి, మీదకి ఎగిరి గెంతితే ఆ ప్రకంపనాల వలన పుట్టే గాలి తుఫాను మొత్తం అమెరికాను ముంచెత్తివేయ గలిగినంత శక్తికలది.

'అంతకు ఇంతయితే, ఇంతకు ఎంత?' అన్నట్టుగా నేను పూజల్లో మునిగి తేలుతున్నాను! నా పూజలకీ, లక్ష్మీ కటాక్షానికీ సంబంధముందని నా కెందుకో సంపూర్ణ విశ్వాసం ఏర్పడిపోయింది!

కాని. ఒక్కటే అసంతృప్తి!

ఆయనకి ఎంత రాబడి ఉందో, అంత బిజీ అయిపోయారు. ఆఫీసు! తప్పితే క్లబ్బు! కబ్బు నుంచి రాత్రి ఏ వొంటి గంటకో వస్తారు! వచ్చి భళ్ళున వాంతి చేసుకొన్న సంఘటనలెన్నో వున్నాయి!

"మా వారిని మా మూలు మనిషిని చెయ్యి! క్లబ్బూ, జూదం, త్రాగుడు వదిలించు!" నిత్యం నేను దేవుడిని మొదట యిదే కోరిక కోరుతాను!

ఒకసారి బాబా దగ్గరికి వెళ్ళినప్పుడు యిదే చెప్పాను!

"భగవంతుడిని నమ్ముకో! అన్నీ సర్దుకొంటాయి!" అని చెప్పారు బాబా.

* * *

నలుగురు పిల్లలూ బడికి వెళ్ళారు. చంటిది మాత్రం యింటో వుంది. వంటవాడు వంట చేస్తున్నాడు. పిల్లను చూచుకోడానికి గేటుదగ్గర ఓ ప్యూను వున్నాడు. నాకు రోజల్లా పనేమీ వుండదు! "అబ్బా! తోచడం లేదు అనుకుంటానుగాని, తోచక పోతే నౌకరు అసవ్యస్తంగా ఉంచిన ఇల్లునుసర్దుకొంటాం. ఏదైనా పని కల్పించుకొందామనిపించదు. ఈమధ్య నాకసలు ఒళ్ళు వంగకుండా అయిపోయింది, అత్తయ్య ఉన్నప్పుడు మోపెడు గుడ్డలు ఎలా ఉతికేదాన్నా, బండెడు అంట్లు ఎలా తోమేదాన్నా అని ఆశ్చర్యం వేస్తుంది.

గేటు బయట కాసేపు నిలబడి లోపలికి వస్తూంటే ఇంటిముందు ఒక లారీ వచ్చి నిలబడింది. బీరువాలు, మంచాలు, కామధేనువులాంటి ఆవు, దానిదూడ— ఎవరో ఎదురింట్లోకి అద్దెకు వచ్చేసినట్లున్నారు. నా ఊహ నిజంకేకాదు ప్యూను. ఆ ఇంట్లోకి ఎవరో డాక్టరుగారు దిగుతున్నారట.

సామానంతా ఇంట్లోకితరలించబడింది. ఆ ఇంటికి వెనుక వెప్పు ఖాళీస్థలం లేకపోవడంవల్ల ఆవునూ, దాని దూడనీ ఇంటిముందే కట్టేశారు. ఓ గంటతరువాత రెండు రిక్షాల్లో డాక్టరుగారు, ఆయన భార్య ఇద్దరు పిల్లలూ దిగారు. ఆ సాయంత్రమే వరండా గ్రిల్స్‌మీద డాక్టర్ విష్ణువరన్, ఎమ్. బి. బి. ఎస్. అన్నబోర్డు తగిలించబడింది.




నాకు డాక్టరుగారి భార్య పరిచయం కావడానికి ఎన్నో రోజులు పట్టలేదు. ఆమె పేరు జ్యోతి. బి. ఏ. ప్యాసైంది. ఉద్యోగమేమీ చేయడంలేదు. సామాన్య గృహిణిలా ఇంటిపనులు ఎంతో శ్రద్ధగా చూచుకొంటుంది ప్రొద్దున ఒక పనిపిల్ల వచ్చి పాచిపనిచేసి ఆవుదగ్గర పేడ అదీ తీసేసి పోతుంది. ఆవుకి మేత వేయడం. పాలు పితకడం. అది పేడ వేస్తే ఎప్పటికప్పుడు శుభ్రంగా తీసేయడం వీధి వాళ్ళందరూ చూస్తూనే ఉంటారు చూస్తారు కదా అన్న బిడియం ఆమెకు లేనట్టే ఉంది! డాక్టరుగారు కూడా చాలా నిరాడంబరంగానే ఉంటారు! హాస్పిటల్‌కి కాలినడకనే వెళ్ళి వస్తుంటారు. ఎప్పుడోగాని హాస్పిటల్ వ్యాన్‌లో రారు! క్లబ్బుకి వెళ్తారు గాని ఒక్క గంట. ఒక్క గంటకంటే ఒక్క నిముషం కూడా ఎక్కువ ఉండరు! తమ్ముళ్ళ

లేకుండా పేకాడతారు. లేకపోతే పిచ్చాపాటి కబుర్లతో ఆ గంట గడిపేస్తారు. ఆయన రైతు కుటుంబం నుండి వచ్చారు। అందుకే పశువులంటే ఇష్టం। గాంధీ సిద్ధాంతాలంటే చెప్పలేనంత ఇష్టం। ఈ సంగతులన్నీ నాకు జ్యోతి వల్ల, మా వారి వల్లా తెలిశాయి।

ఇంటిదగ్గర ప్రాక్టీస్ పెట్టుకోలేదు. ఎవరైనా పేషంట్సు వస్తే ప్రిస్క్రిప్షన్ వ్రాస్తారంతే

హాస్పిటల్ నుంచి వచ్చాక గేటులోపల కుర్చీలు వేసుకుని ఇద్దరు పిల్లలకీ పాఠాలు చెబుతూ, భార్యతో కబుర్లాడుతూ గడిపేస్తారు. ఇల్లే కదా స్వర్గసీమ అన్నట్టుగా।

చూసేవాళ్ళకి చూడముచ్చటగా కనిపిస్తారు ఆయనా, ఆయన కుటుంబం. ప్రతి గృహిణికీ "ఇలాంటి భర్త ఉంటే బాగుండును. ఇలాంటి సంసారమైతే బాగుండు" ననిపించేలా.

నా సంగతి చెప్పనే అక్కరలేదు.

"డాక్టరుగారిని చూసి నేర్చుకోండి" అంటాను సమయం వచ్చినప్పుడల్లా మా ఆయనతో.

"పెళ్ళాం కొంగు పట్టుకు కూర్చోవటం నాకు చేతకాదు బాబూ!" తేలిగ్గా తీసేసారాయన.

"అచ్చంగా మీరన్నట్టు ఆయనేమీ పెళ్ళాం కొంగు పట్టుకు కూర్చోలేదు. చక్కగా పిల్లలతో, భార్యతో సరదాగా గడుపుతాడు. ఒక్కసారన్నా మనం అలా సరదాగా కూర్చున్నామా? కలిసి కబుర్లు చెప్పుకొన్నామా?"

"చెప్పుకొంటున్నాంగా?" మళ్ళీ నవ్వాడు. "నేనూ అంటాను. ఆయన భార్యలాగా నువ్వుండాలని. ఆమె బి. ఎ. చదివిందా? చక్కగా ఆవుపేడ ఎత్తేస్తుంది. చక్కగా భర్తకూ పిల్లలకూ వండిపెడుతుంది. మగణ్ణి కట్టిపడేసుకొనే శక్తి ఏదో ఆమె దగ్గరుంది కాబట్టి డాక్టరుగారు క్లబ్బులో వుండలేరు। నువ్వూ వున్నావు। నా కెప్పుడైనా సరదా పుట్టిందనుకో, ఈ రోజు గురువారమనో, అమ్మవారి పేరుమీద తొమ్మిది వారాలు ముత్తయిదువలకి వాయనాలు యిస్తున్నాననో, నియమం చెడితే చిప్పకొడుతుందనో దూరం దూరం అంటూ నా సరదామీద నీళ్ళు గుమ్మరిస్తావు। ఇటు మగడు ఏమైనా ఫర్వాలేదు! నీకు పూజలూ, దేవుడూ వుంటే చాలు!"

"ఆ పూజలూ, ఆ దేవుడే మనల్ని ఈ మాత్రం చూస్తున్నాడని మరిచిపోకండి!"

"కాని, నీ మగణ్ణి మాత్రం నీ చుట్టూ తిప్పడంలేదు మరి।"

"దేవుణ్ణి వెక్కిరించకండి. మీకు మరో ప్రమోషన్ వస్తుంది!" కోపంగా అన్నాను.

"దేవుడు గొప్పవాడే! ఈ చిన్ని వెక్కిరింపుకు శాపాలేమీ పెట్టడు। ఆయన సహనానికి పెట్టింది పేరు।"

"అదో! మళ్ళీ వెటకారం!"

దీపావళి శుభాకాంక్షలు!

నవసాహితి వారి నూతన ప్రచురణలు
—అగ్రశ్రేణి నవలా రచయిత్రుల రచనలు



**మాదిరెడ్డి సులోచన**

ప్రేమ పంజరం (ఆంధ్రజ్యోతి సీరియల్) 12.00
రాగమయి 10.00
అందని పిలుపు 10.00
కలకాదు సుమా! 10.00
(పై 3 నవలలు సీరియల్‌గా కాక డైరెక్టుగా వెలువడినవి)

**పోల్కంపల్లి శాంతాదేవి**

పుష్యమి (ఆంధ్రభూమి సీరియల్) 12.50
సంగమం (డైరెక్టు నవల) 10.00
ఆఖరి వీడ్కోలు (యువ సీరియల్) 9.00
నౌకాగమనం (డైరెక్టు నవల) 10.00

ఏ పుస్తకం కావలసినా 1 రూపాయి తగ్గించి M.O. చేయండి. ఆ రూపాయికి V.P. లో పంపగలము.

నవసాహితి బుక్ హౌస్, ఏలూరు రోడ్, విజయవాడ-520002

లేకుండా పేకాడతారు. లేకపోతే పిచ్చాపాటి కబుర్లతో ఆ గంట గడిపేస్తారు. ఆయన రైతు కుటుంబం నుండి వచ్చారు। అందుకే పశువులంటే ఇష్టం। గాంధీ సిద్ధాంతాలంటే చెప్పలేనంత ఇష్టం। ఈ సంగతులన్నీ నాకు జ్యోతి వల్ల, మా వారి వల్లా తెలిశాయి।

ఇంటిదగ్గర ప్రాక్టీస్ పెట్టుకోలేదు. ఎవరైనా పేషంట్సు వస్తే ప్రిస్క్రిప్షన్ వ్రాస్తారంతే

హాస్పిటల్ నుంచి వచ్చాక గేటులోపల కుర్చీలు వేసుకుని ఇద్దరు పిల్లలకీ పాఠాలు చెబుతూ, భార్యతో కబురాడుతూ గడిపేస్తారు. ఇక్కడే కదా స్వర్గ సీమ అన్నట్టుగా।

చూసేవాళ్ళకి చూడముచ్చటగా కనిపిస్తారు ఆయనా, ఆయనకుటుంబం. ప్రతి గృహిణికీ "ఇలాంటి భర్త అయితే బాగుండును. ఇలాంటి సంసారమైతే బాగుండు" ననిపించేలా.

నా సంగతి చెప్పనే అక్కరలేదు.

"డాక్టరుగారిని చూసి నేర్చుకోండి" అంటాను సమయం వచ్చినప్పుడల్లా మా ఆయనతో.

"పెళ్ళాం కొంగు పట్టుకు కూర్చోవడం నాకు చేతకాదు బాబూ!" తేలిగ్గా తీసేసారాయన.

"అచ్చంగా మీరన్నట్టు ఆయనేమీ పెళ్ళాం కొంగు పట్టుకు కూర్చోలేదు. చక్కగా పిల్లలతో, భార్యతో సరదాగా గడుపుతాడు ఒక్కసారన్నా మనం అలా సరదగా కూర్చొన్నామా? కలిసి కబుర్లు చెప్పుకొన్నామా."

"చెప్పుకొంటున్నాంగా?" మళ్ళీ నవ్వారు. "నేనూ అంటాను. ఆయన భార్యలాగా నువ్వుండాలని. ఆమె బి. ఎ. చదివిందా? చక్కగా ఆవుపేడ యెత్తేసుంది. చక్కగా భర్తకూ పిల్లలకూ వండిపెడుతుంది. మగణ్ణి కట్టిపడేసుకొనే శక్తి ఏదో ఆమె దగ్గరుంది కాబట్టి డాక్టరుగారు క్లబ్బులో వుండలేరు। నువ్వూ వున్నావు। నా కెప్పుడైనా సరదా పుట్టిందనుకో. ఈ రోజు గురువారమనో, అమ్మవారి పేరు మీద తొమ్మిది వారాలు ముత్తయిదువలకి వాయనాలు యిస్తున్నాననో, నియమం చెడితే తిప్పికొడుతుందనో దూరం దూరం అంటూ నా సరదామీద నీళ్ళు గుమ్మరిస్తావు। ఇలు మగడు ఏమైనా పర్వాలేదు! నీకు పూజలూ, దేవుడూ వుంటే చాలు!"

"ఆ పూజలూ, ఆ దేవుడే మనల్ని ఇల్లా ఈ మాత్రం చూస్తున్నాడని మరి పోకండి!"

"కాని, నీ మగణ్ణి మాత్రం నీ చుట్టూ తిప్పడంలేదు మరి।"

"దేవుణ్ణి వెక్కిరించకండి. మీకు మరో ప్రమోషన్ వస్తుంది!" కోపంగా అన్నాను.

"దేవుడు గొప్పవాడే! ఈ చిన్ని వెక్కిరింపుకు శాపాలేమీ పెట్టడు। ఆయన సహనానికి పెట్టింది పేరు।"

"అదో! మళ్ళీ వెటకారం!"

దీపావళి శుభాకాంక్షలు!

నవసాహితి వారి నూతన ప్రచురణలు
—అగ్రశ్రేణి నవలా రచయిత్రుల రచనలు




మాదిరెడ్డి సులోచన
ప్రేమ పంజరం 12.00
(ఆంధ్రజ్యోతి సీరియల్)
రాగమయి 10.00
అందని పిలుపు 10.00
కలకాదు సుమా! 10.00
(పై 3 నవలలు సీరియల్‌గా కాక డైరెక్టుగా వెలువడినవి)

పోల్కంపల్లి శాంతాదేవి
పుష్యమి (ఆంధ్రభూమి సీరియల్) 12.50
సంగమం (డైరెక్టు నవల) 10.00
ఆఖరి వీడ్కోలు (యువ సీరియల్) 9.00
నౌకాగమనం (డైరెక్టు నవల) 10.00

2 పుస్తకం కావలసినా 1 రూపాయి తగ్గించి M.O. చేయండి. ఆ రూపాయికి V.P. లో పంపగలము.

నవసాహితి బుక్ హౌస్, ఏలూరురోడ్, విజయవాడ - 520002



"బాబూ! నీతో ఎలా మాటాడినా చిక్కే! నేను క్లబ్బుకు వెడుతున్నాను." ఆయన లేచిపోయారు.

* * *

"జ్యోతిగారూ! మీ పద్ధతులన్నీ నాకు నచ్చాయిగాని మీరు అవుపేడ వీధంతా చూసేట్లు తీయడం మాత్రం నాకు నచ్చలేదు!" అన్నానో రోజు.

"చూడకపోతే తీయవచ్చునా?" జ్యోతి నవ్వుతూ అడిగింది.

"లోపలింట మనం ఏం చేసుకొన్నా ఫర్వాలేదనుకోండి! అయినా. మీవారు డాక్టరు. ఎంతమంది నౌకర్లనైనా పెట్టుకోవచ్చును. అష్టభాగ్యాలు అని వరించారే పెద్దలు. అందులో దాసదాసీ జనం కలిగి ఉండడం కూడా ఒకటండీ."

"మావారు మహారాజుకాదుగా. నేను అష్టభాగ్యాలు అనుభవించడానికి? డాక్టరు. మామూలు డాకరు."

"డాక్టరంటే ఏదో మామూలుగుమాస్తా అన్నట్టు చెబుతున్నారే!"

"కాకపోతే ఏమిటండీ? మా వారికి వెయ్యి రూపాయల జీతం. మా సంసారం. పిల్లల భవిష్యత్తుకోసం బ్యాంకులో కొంత సేవింగ్ చేయడం. అన్ని అందులోనే జరగాలి."

"మీవారు పేషంట్ల దగ్గర ఏమీ తీసుకోరని విన్నాననుకోండి. ఈ కాలంలో ఇలా ఉండడం ఊరంతా ఒకదారి. ఉలిపికట్టె దొకదారి అన్నట్టుగా అనిపించదూ?"

"ఆ ఉలిపి కట్టెకు ఆ దారిలోనే ఆత్మానందం దొరుకుతుందంటే అందులో ఆక్షేపించేద ఏముంది?"

"మీరు బి. ఎ. చదివారుగా? ఉద్యోగం చేస్తే ఆ డబ్బు పారేసి ఎంత మంది నౌకర్లనైనా పెట్టుకోవచ్చు"

"నేను నౌకర్ని పెట్టుకోవడం కోసం నేను ఒకరికి నౌకర్ని కావాలన్న మాట?" పకశ్శున నవ్వింది జ్యోతి. "మావారు సంపాదించడం లేదా? నేను చెయ్యకపోతే మరో నిరుద్యోగి లాభపడతాడు! అలా నాకు తెలియకుండానే ఒకరికి సహాయం చేస్తున్నానన్న మాట!"

"చిత్రంగా ఆలోచిస్తారే మీరు."

"ఉద్యోగం చేస్తే డబ్బొస్తుందన్న మాటేగాని సంసారం ఇంత చక్కగా చూసుకోగలమా? పిల్లల్ని ఇంత శ్రద్ధగా పెంచుకోగలమా? అటు ఆఫీసులో అలసి. ఇటు ఇంట్లో అలసి - ఎందు కొచ్చిన తిప్పలు? జరుగుబాటు ఉండేవాళ్ళు ఉద్యోగాలకు ఎగబడకపోతే ఎంతో మంది పేద వాళ్ళు బతికిపోతారు అంటారు మావారు. నేను ఉద్యోగం చేస్తానన్నా మా వారు చెయ్యనివ్వరు"


"ఏమిటో. మీరూ ఆయన్ని సమర్థిస్తారు. నేనైతేనా. డాక్టర్లందరూ అంతంత సంపాదించుకొని. రాసులు పోసుకొంటుంటే మీరు నుడిగట్టుకోవడమేమిటని పోట్లాడేదాన్ని."

"మూర్తిగారు బాగా తింటారని విన్నాను. అందులో మీ ప్రోత్సాహం. ప్రోద్బలం ఉందన్నమాట. కాని పట్టుబడితే సస్పెండూ. ఎంక్వైరీ. కోర్టుల చుట్టూ తిరగడం...."

నా ముఖం నల్లబడింది. అయినా బింకంగా అన్నాను "మావారు పీడించుకు తింటే కదా? వాళ్ళే జేబులో పెట్టిపోతుంటే మడికట్టుకోడానికి మా వారు మహర్షి కాదు. పెళ్ళాం పిల్లలులేని సన్యాసి అంతకంటే కాదు! ఆ బాబాగారి దయ. ఆ త్రిపుర సుందరి కటాక్షం వున్నంతవరకు మాకేం కాదు!"

"బాబాగారి గురించి నేనూ విన్నాను. ఆయన మహిమాన్వితుడంటే నేను నమ్మనుగాని. ఆయన మనుషుల్ని సన్మార్గంలో నడవమని సత్యాచరణలో వుండమనీ, మహనీయులు చెప్పే మాటలన్నీ చెబుతాడని విన్నాను! లంచగొండులకి ఆయన అండగా నిలబడతాడని నే నమ్మను!"

నాకు కోపం వచ్చింది! ఈ ప్రపంచంలో సుఖపడేవాళ్ళను చూసి ఓర్వలేని వాళ్ళు మాట్లాడే మాటలు ఇవి!




"జ్యోతిలక్ష్మి" చిత్రం:- జి. సుధాకరరావు (గుంటూరు)

ఆ కోపంతో వారంరోజులు వాళ్ళింటికి వెళ్ళలేదు మళ్ళీ ఓ రోజు తోచక వెళ్ళాను.

జ్యోతి పాపకి జ్వరం వచ్చింది. పాప దగ్గర దిగులుగా కూర్చుంది జ్యోతి. డాక్టరు గారు కూడా ఊళ్ళో లేరట. మీటింగ్ ఉందని రెండు రోజుల క్రితం హైదరాబాద్ వెళ్ళారట. జ్యోతి తనకు తెలిసిన మందులు వేసిందట. తగ్గలేదు. ఈ పూట మరీ హెచ్చుగా ఉంది. భర్త వచ్చేస్తే బాగుండునని చూస్తూంది.

"ఇన్ని మందులు వాడినా తక్కువ కాలేదన్న మాట. దేనికైనా భగవంతుడి సహాయం కూడా కావాలండీ ఇలాంటి ఆపదలు వస్తే నేను బాబా మీద భారం వేసి ఊరుకొంటాను."

"మీ పిల్లలకి జ్వరాలు, సుస్తీలు వస్తే మందులు వాడన్న మాట." ఆశ్చర్యంగా అడిగింది జ్యోతి.

"మానవ ప్రయత్నంగా మందులూ వేసాననుకోండి కాని, బాబా కటాక్షం లేకపోతే నేనీ రోజు ఇలా ఉండేదాన్ని కాదు." మావారి నిరుద్యోగ పర్వం, పిన్నిగారి ఉపదేశం, నాకు బాబా మీద ఏర్పడిన నమ్మకం అన్నీ చెప్పాను ఇంటికి వెళ్ళి బాబా విభూతి తీసుకు వచ్చి, పాప నుదుట కాస్త బొట్టుగా పెట్టి, కాస్త పాప నోట్లో వేశాను.

జ్యోతి అభ్యంతరం చెప్పలేదు. కాని ఆమె మౌనంలో అపనమ్మకం తొంగి చూస్తూంది!

జ్యోతికి నమ్మకం లేకపోవడం వల్లేమో. పాపకి వారం రోజుల తరువాత గాని జ్వరం తగ్గలేదు. కాని, ఈ లోపల నా నమ్మకానికి గొడ్డలిపెట్టులా ఒక సంఘటన జరిగింది.

బాబాలో బొందితోసహా ఐక్యమైపోతుందేమో ననిపించేటంత భక్తురాలు పిన్నిగారు. ఆవిడ ఓ ఉదయం వొళ్ళు కాలి దుర్మరణం చెందింది! ఉదయం పది గంటలకల్లా భోజనాలు పూర్తిచేసే అలవాటు వాళ్ళింట్లో. పిన్నిగారు స్నానంచేసి వచ్చేలోగా పప్పుపొయ్యిమీద పడేస్తే ఉడుకుతూ ఉంటుందని, సహస్రనామాలు చదువుకొంటూనే పొయ్యి అంటించాడు పిన్నిగారి భర్త. పొయ్యిదగ్గరికి ఏదో పనిమీద వచ్చిన పిన్నిగారు కొంగు అంటుకొని మంట పైకెగసి ఒళ్ళు చురుక్కుమనేవరకూ యెవరూ గమనించలేదు గమనించాక, "నేను మడితో వున్నాను. కోడల్ని పిలుస్తానుండు." అని ఆయనగారు దొడ్లోకి పరిగెత్తి కోడల్ని పిలుచుకు వచ్చేసరికి ఆవిడ సగం తగలబడిపోయింది. చీరముడి పీటముడిలా పడి యెంత విప్పినా రాలేదు. నీళ్ళుపోస్తే ఒళ్ళు వుడికిపోయి బొబ్బలెక్కుతుందని నీళ్ళు పొయ్యలేదు.

వికృతంగా పడివున్న పిన్నిగారిని చూసి స్థాణువైపోయాను.

నిద్రలో, మెలకువలో బాబాని స్మరించే భక్తురాలు ఇంత ఘోరంగా చనిపోవడమా! చనిపోవడానికి ముందు ఓ రెండు గంటలు ఆవిడ నరకంలో యమభటులు పెడతారనిపించేంత యాతన అనుభవించి మరీ పోయింది!

ఉదయం పూజకు కూర్చున్నాను.

నా ముందు పటంలో ముఖమల్ పరుపు మీద పట్టుదిండుకి చేరబడి, పట్టు అంగరఖాలో ఉన్న బాబా అభయంలా హస్తం ఎత్తి ముగ్ధ మోహనమైన నవ్వు నవ్వుతున్నాడు! నా కళ్ళకి ఆ మూర్తికి బదులుగా పిన్నిగారి వికృత శరీరం కనిపించసాగింది. ఎంత సంబాళించుకోవాలన్నా ఆ రోజు నా మనసును నిశ్చలం చేసుకోలేకపోయాను!

ఈ మధ్య నా ఒంట్లో బాగుండ లేదు! ఇదని చెప్పలేని సుస్తీ. బాగా ఒళ్ళు వచ్చేస్తోంది. ఒంట్లో నీరసం చోటు చేసుకొంటున్నది! బాబా దగ్గరికి రెండుసార్లు వెళ్ళాను గాని బాబా స్పెషల్ దర్శనం ఇవ్వలేదు. పిల్లలకి పరీక్ష లుండడంతో వచ్చేశాను. ఇద్దరు ముగ్గురు డాక్టర్ల దగ్గరికి తిరిగాను. ఏవో మందులు రాశారు. వాడాను- తగ్గలేదు. ఇంటిముందు డాక్టర్ని పెట్టుకుని ఊరంతా తిరగడం దేనికని ఓ సాయంత్రం విష్ణువర్ధన్‌గారి దగ్గరకెళ్ళి చూపించుకొన్నాను.

"మీకేం జబ్బులేదు. వయసు వస్తూంటే మామూలుగా వచ్చేసుస్తీ ఇది. మీ వయసుకు తగ్గటుగా తినండి. వయసుకు తగ్గట్టుగా పనిచేయండి. మరీ బొత్తిగా పనిచేయ

## ఆహా ! ఓహ్హో !
## స్త్రీలకు ప్రత్యేకం !

**జ్యూరిచ్‌**లో 25 పెన్నీలిచ్చి క్యూలో నిలబడి స్త్రీలు చూసేందుకు అమర్చిన ఒక కంతగుండా నగ్న పురుషుని సౌందర్యాన్ని అర నిముషం పాటు వీక్షించి వినోదిస్తున్నారట!

అంతకుముందు స్త్రీ సౌందర్యాన్ని చూసేందుకు ఏర్పాటు చేయగా స్త్రీల సంఘాలు సెక్సు వివక్షత గురించి విమర్శించగా పురుష మోడల్సుకు 50 పౌండ్లు చొప్పున యిచ్చి ప్రొప్రయిటర్ ఈ ఏర్పాటు చేయవలసివచ్చిందట!

కుండా ఉంటే తుప్పుపట్టిన మిషనులా అయిపోతుంది శరీరం." తమాషా సలహా ఇచ్చారు డాక్టరుగారు.

"కాస్త స్నానంచేసి, పూజ చేసుకునేప్పటికే దమ్ము. ఆయాసం వస్తాయి. డాక్టరుగారూ! నేనిక ఏం పని చేస్తాను?"

"డాక్టరెందుకు? అన్నిటికీ బాబా ఉన్నాడుగా మీకు?" జ్యోతివల్ల నా సంగతులన్నీ విన్నట్టున్నాడు. నవ్వుతూ ఓ చురక వేశాడు.

"ఏదో మీరు మందు వ్రాస్తారేమోనని వచ్చానుగాని, మీచేత వెక్కిరింపులు తినాలని రాలేదు. బాబా ఉన్నాడు. లేకపోవడమేం? ఎవరి విశ్వాసం వాళ్ళది. వెక్కిరించడం మీ అజ్ఞానం!" విసురుగా వచ్చేశాను.

* * *


"పట్టుబడితే సస్పెండ్. ఎంక్వెయిరీ. కోర్టుల చుట్టూ తిరగడం...."

ఎలాంటి ఘడియలో అందో జ్యోతి, అది సంవత్సరం తిరగకుండానే తథాస్తు అన్నట్టుగా అయింది.

మావారు లంచం తీసుకొంటూ పట్టుబడి సస్పెండ్ చేయబడ్డారు. స్వయంగా కలెక్టర్ పట్టుకోవడంతో ఏ కోర్టుకు తిరిగినా లాభం లేకుండాపోతూంది. అంతకితమే త్రాగుడుతో ఆయన ఆరోగ్యం చెడిపోయింది. ఇప్పుడు ఈ అవమానంతో పూర్తిగా మంచం పట్టారు.

కోర్టుల చుట్టూ, డాక్టర్ల చుట్టూ తిరగడంతో డబ్బు నీళ్ళలో పంచదారలా కరిగిపోతూంది. బాబా తప్ప ఈ ఆపదను ఇంకెవరూ గట్టెక్కించ లేరనిపించింది. ఇంట్లో పిల్లల దగ్గర మా అమ్మని పిలిచి ఉంచేసి, ఆయన్ని తీసుకొని బాబా సన్నిధికి వెళ్ళాను.

రోజులు, నెలలు గడుస్తున్నాయి. బాబా మాకేసి కన్నెత్తి చూడడం లేదు. బాబాకి కూడా మేమంటే అసహ్యం కలిగిందా?






★

మనసున మనసై
తలపున తలపై
కనుల పసందై
కమ్మని విందై
చదివినకొలదీ చవులూరించె
నవభారత్ నవలలకు
పాఠకులై
పోషకులై
ప్రేమికులైన
మీకు
మీ అభిమాన
ప్రచురణ సంస్థ
నవభారత్ వారి
నవలా దీపావళి శుభాకాంక్షలు !

★

నవభారత్ బుక్‌హౌస్
ఏలూరురోడ్డు విజయవాడ 2

ఆయనకి కూడా మా మీద దయ తప్పి పోయిందా ?

సంవత్సరం తరువాత బాబా పిలిచి యింటికి వెళ్ళిపొమ్మన్నారు.

నా గోడు వెళ్ళబోసుకొన్నాను.

"తప్పు చేశాడుగా ? శిక్ష పడాల్సిందే" బాబానుంచి నేనూహించని జవాబు వచ్చింది.

నా మాంగల్యాలు చేతబట్టుకొని కన్నీళ్ళతో ఆయనకి చూపించాను.

ఆయన "నాసటిద్రవాత" అన్నట్టుగా నాసలుతాకి సైగచేసి, అక్కడినుంచి వెళ్ళి పోయారు. బాబా వెళ్ళమని ఆజ్ఞాపించాక వుండడం ఆయనకు ఆగ్రహం తెప్పిస్తుందేమో ! నేను దిక్కుతోచని స్థితిలో పడిపోయాను.

"ఇంటికి వెళ్ళిపోదామే ! నాకెందుకో ప్రశాంతంగా నా యింట్లో చచ్చిపోవాలని వుంది !" అన్నారాయన.

ఇంటికి వచ్చేశాం.

మేం వచ్చిన రోజే విష్ణువర్ధన్‌గారు పరామర్శించడానికి వచ్చారు.

"ఏమన్నారు బాబా?"

"తప్పు చేశావుగా? శిక్ష పొందాలి అన్నారు !"

"ఆ మాట ఆయనచెప్పడం ఎందుకు? అందరూ చెప్పేదే. మీరు అనవసరంగా దిగులు పెంచుకోవద్దు. అన్నీ సర్దుకొంటాయి. మనుషులం! సమస్యలు వస్తాయి, పోతాయి. తట్టుకు నిలబడే మనస్థైర్యం సంపాదించుకోవాలంతే." డాక్టరుగారు మా ఆయన వీపు తట్టి వెళ్ళిపోయారు.

ఒక సామాన్య మానవుడు ఇచ్చిన

> **బాపు విజం !**
>
> న్యూయార్క్‌లోకి పిచికలను మొదటిసారి 1850లో ఇంగ్లండునుంచి చెట్లను దొలుచుకు తినే పురుగులను భక్షించడానికి దిగుమతి చేసుకోవలసి వచ్చింది.

ధైర్యం, చేసిన ఓదార్పు మాకు బాబా నుంచి లభించలేదెందుకు?

బాబా అంటే సాక్షాత్తూ భగవత్ స్వరూపమంటారే ! తప్పు చేసినవాడు శిక్ష పొంది తీరాలన్నట్టు కసి ఆయనకు కూడా? ఆయన మహిమాన్వితుడైతే మా కొచ్చిన ఆపద నివారించలేడా ?

కాని, నివారించలేదు!

కొద్ది రోజుల తరువాత ఆయన కన్ను మూశారు.

* * *

ఇప్పుడు మా ఇంట్లో వాకిట్లూ, చాకిరీలు పడుతూ లేస్తూ పిల్లలకి వండిపెట్టుకొంటున్నాను. బాంక్‌లో డబ్బు, ఒంటి మీద బంగారం లేవు. గడచిందంతా ఒక బంగారు కల. ముందంతా కటిక చీకటి.

నాకొక కథ జ్ఞాపకం వస్తుంది.

'అంతకు ఇంతయితే. ఇంతకు ఎంత?' అంటూ వెనుకటికో రాజుగారు రోజూ బ్రాహ్మణులకి పొట్లకాయలు దానం చేసే వారట. ఎవరూ ఆయన ప్రశ్నకి జవాబు చెప్పలేకపోయారు. చివరికోరోజు ఒక బ్రాహ్మడు జవాబు చెప్పగలిగాడు.

"ఇంతకు యింతే !"

మహారాజుగారు పూర్వ జన్మలో మామూలు మనిషి ! కాని, బ్రాహ్మణులంటే చెప్పలేని భక్తి. తన దొడ్లో కాసిన పొట్లకాయలను భక్తితో బ్రాహ్మణులకి దానం చేసేవాడట. ఆ దాన ఫలంతో ఈ జన్మలో మహారాజయోగం, పూర్వజన్మ స్మృతీ లభించాయి. ఏదో మామూలుగా దానం చేసేనే ఈ రాజయోగం పట్టిందే. ఇక ఈ జన్మలోనూ పొట్లకాయల దానమే జీవిత ధ్యేయంగా పెట్టుకొంటే, ఇంకెంత మహాయోగం సంప్రాప్తిస్తుందోనని ఆశపడ్డ మహారాజుకి ఆ జవాబుతో జ్ఞానోదయం కలిగింది.

పూజలు, భజనలు యెప్పుడో మరిచిపోయాను. పూజలు చేస్తుంటే ఐశ్వర్యం వరదలా వచ్చిందనుకొన్నాను. ఐశ్వర్యం పెరుగుతున్నకొద్దీ నాలో భక్తి తాండవించింది. ఐశ్వర్యం హరించుకుపోయింది. భక్తి తొలగిపోయింది.

ఎప్పుడైనా అలవాటుగా దుమ్ము పట్టిన బాబా పటంముందు కూర్చుంటాను! కాని, ఆ తన్మయత్వం రాదు! రాదు కూడానేమో! నా కన్నుల్లో భక్తి పారవశ్యం తాండవించడం లేదు! పిచ్చిగా చూస్తానంతే!

ఆ పిచ్చి చూపుల్లో ఎన్నో ప్రశ్నలు!

ఇన్నాళ్ళూ ఈ బాబానూ, ఈ దేవుళ్ళనూ పిచ్చిగా నమ్మానా?

బాబాలని నమ్మని, అసలు దేవుడినే నమ్మని జ్యోతిలాంటి వాళ్ళను దేవుడు శపించడంలేదు. వాళ్ళ జీవితాలను హీనంగా మార్చడం లేదు! ఎవరికీ లేని కష్టాలను సృష్టించడం లేదు! తనని నమ్మిన వాళ్ళని, భక్తులని అందలం ఎక్కించడం లేదు. ఏ సమస్యలూ లేకుండా జీవించమని ఆశీర్వదించటంలేదు!

ఇది భగవంతుడి సర్వ సమానత్వానికి నిదర్శనమా? దైవానికీ, దైవం పట్ల నమ్మకమూ మానవ జీవితంలోని కష్ట, సుఖాలకీ సంబంధం లేదా ?

అసలు, దేవుడనేవాడు ఉన్నాడా ?

ఈ ప్రశ్న, ఈ సందేహం సృష్టి ఆరంభం నుంచి అంతం వరకూ ఉంటుందా ?! ★

